మధ్యవర్తిత్వంపై బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - టెక్కలి : మధ్యవర్తిత్వం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జ్ బి.నిర్మల అన్నారు. మండల కేంద్రంలో స్థానిక కోర్టు ఆవరణం నుండి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బందితో కలిసి మధ్యవర్తిత్వం పై బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీలో మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలు గురించి నినాదాలు చేశారు. ఈ బైక్ ర్యాలీలో మధ్యవర్తిత్వం పై శిక్షణ పొందిన మీడియేటర్స్ అయిన ఎ.వైకుంటరావు, డి.భుజంగారావు, ప్యానెల్ న్యాయవాది మెట్ట గోవింద్, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, అర్బన్ ఎస్ఐ కె.రాము తదితరులు పాల్గొన్నారు.

వంశధార జలాలు పంట పొలాలకు అందివ్వాలి

వంశధార జలాల సాధన కమిటీ సభ్యులు డిమాండ్

విశాలాంధ్ర - మందస : పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న మందస మండలంతో పాటు ఇచ్ఛాపురం నియోజక వర్గం పరిధిలో ఉన్న రైతాంగం వ్యవసాయ భూములకు వంశధార జలాలు అందించడానికి చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ పరంగా నిధులు మంజూరుకు కృషి చేయాలని వంశధార జలాలు సాధన కమిటీ నాయకులు ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ వంశధార సాగునీటి జలాలు ఇచ్ఛాపురం వరకు అందిస్తామని ఎన్నికలకు ముందు నాయకుల వాగ్దానాలు చేసి ఎన్నికలు అయ్యాక పట్టించుకోవడం లేదని, ఈ తంతు సుమారుగా 40 ఏళ్ళ నుండి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తపరిచారు. వంశధార ప్రాజెక్టుకు సమస్యగా వున్న నేరేడు బేరేజు అంశం ఒడిస్సా రాష్ట్ర సమస్య అని ఈ విషయం ప్రభుత్వానికి పెద్ద సమస్య ఏమీ కాదు గానీ పరిస్కారం చేయలేని పరిస్థితిలో ప్రభుత్వాలు వున్నాయంటే రైతుల పట్ల ఎంత నిర్లిప్తతతో వ్యవహారిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మొత్తానికి మూడు పంటలు పండించే అవకాశమున్న జల సంపద కలిగిన మహాఘనిని సముద్రం పాల్జేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల పంటలు పండితే దేశ సంపద (జీడీపీ) పెరుగుతూ దేశం అభివృద్ధి చెందుతుందని, రైతులు ఆదాయం పెరిగితే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయన్న విషయాలు తెలిసి కూడా రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు పాలకుల నిర్లక్ష్యంపై ప్రశ్నించిన నాడే దేశం సౌభాగ్యవంత మవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మార్పు మన్మధరావు, ఉపాధ్యక్షులు ధర్మార్పు వెంకట్రావు కొర్ల హేమారావు చౌదరి, నల్ల హడ్డి మాస్టర్, శశి మాస్టర్ , దుంపల వైకుంఠరావు, ఉగ్రివల్లి సోమనాదం, కొవ్వూరు దశరథి, దేవాడ నారాయణరావు, వాయలపల్లి పాపారావు, వాయలపల్లి రమణ, కొర్నాన గంగాధర్ మాస్టర్ , నర్సింగ్ నాథ్ సాహు, వెదుళ్ళ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా అంతరాయం

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో 33/11కెవీ కోష్ఠ (పిసిని)సబ్ స్టేషన్, 11కెవీ ఫీడర్ లైన కోష్ఠ, నెలివాడ, సిహెచ్ పి రాజాం, పిసిని ఇండస్ట్రియల్, ఆర్ జి ఇండస్ట్రియల్ ఫీడర్ ల పరిధిలో, తేదీ 18.07.25 శుక్రవారం, చెట్ల కొమ్మలు తొలగించటకు మరియు ఆర్డీఎస్ఎస్ విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు కోష్ఠ, దేరసాం, చిల్లపేట్ రాజాం, పిసిని, పతివాడ పాలెం, వెంకటరావుపేట, వల్లభరావుపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పి. యోగేశ్వర రావు /ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ /ఆపరేషన్ /తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ /శ్రీకాకుళం వారు కోరారు.

జలుమూరు : మండల కేంద్రం సారవకోట 33 బై 11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో లెవెన్ కె.వి ఇండస్ట్రీ ఫీడర్ నవతల అలుదు ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఏఈజీ రమేష్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ నరసింహ కుమార్ ఇచ్చిన ఆదేశాల మేరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని రమేష్ తెలిపారు. కనుక శుక్రవారం అలుదు క్యాలవలస పద్మాపురం వెంకటాపురం కుమ్మరి గుంట చోడ సముద్ర సవర్ద మనసా అంగూరు వలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని వినియోగదారులు గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.

మందస : పలాస 132/33కేవీ ఎహెచ్ టి సబ్ స్టేషన్ లో నిర్వహణ పనులకై హరిపురం సబ్ స్టేషన్ పరిదిలో ఉండే హరిపురం, అంబుగాం, మధ్య పిడిమందస, వి.జి. పురం, కుంటికోట, వాసు దేవపురం, కమలాపురం, బిడిమి, నల్లబోదలూరు, గంగువాడ, బహడపల్లి, సరియపల్లి, నారాయణపురం తదితర గ్రామాల్లో ఉదయం 8గం నుండి మధ్యాహ్నం 2గం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యగ్నేశ్వర రావు ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

కోటబొమ్మాళి : శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల కోటబొమ్మలి, కొత్తపేట, జర్జంగి, పొడుగు పాడు, దుప్పలపాడు, సరియాబద్ధ పాడు ఎలమంచిలి, గంగారం, గ్రామాలకు. అలాగే నిమ్మాడ సబ్స్టేషన్ పరిధిలో గల గట్లపాడు పాంద్రాడ, సుబ్బారావు పేట, నిమ్మాడ, ఎత్తురాళ్లపాడు, హరి చంద్రపురం, తులసిపేట, బాపన్నపేట, వంతులుపేట మహదేవపురం, నిమ్మడ జంక్షన్, మరియు పరిసర ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని టెక్కలి విద్యుత్ శాఖ ఈ.ఈ నరసింహ కుమార్ బుధవారం తెలిపారు. ఆయా పరిధిలో విద్యుత్ సబ్స్టేషన్లు, వైర్లు మరమ్మతులు చేపట్టవలసి ఉందని, అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వరి పంట పొలాల గట్లపై కందిసాగుతో అదనపు ఆదాయం

మండల వ్యవసాయ శాఖ అధికారి అప్పారావు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : వరి పండించే రైతులు పొలం గట్లపై కంది సాగు చెయ్యడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చునని సంత బొమ్మాళి మండల వ్యవ సాయాధికారి రాళ్లపేట అప్పా రావు సూచించారు. సంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి గట్లపై ప్రతీ 3అడుగులకు ఒకటి చొప్పున్న కంది గింజలు వరి గట్లపై నాటుకోవాలని, మామూలుగా వరిపైరుకు అందే పోషకాలు మరియు తేమ తప్ప కందికి ప్రత్యేకమైన చర్యలు ఏమీ అవసరం లేదన్నారు. ఈ నెలలో విత్తుకున్న కంది జనవరి నాటికి పంటకు వచ్చేస్తుందన్నారు. ప్రస్తుతం 100% రాయితీపై కందివిత్తనాలు మండలంలోని వివిధ రైతుసేవాకేంద్రాల వద్ద ఒక్కొక్క ఎకరానికి సరిపోయేందుకు కిట్లు రూపంలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం వినియోగించు కోవా లన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణాధికారి గొందు శ్రీధర్, ఉద్యాన సహాయకురాలు మంచాల లలిత అభ్యుదయ రైతులు కప్ప మాకులు, పరపటి అప్పలరాజు, పరిపటి యోగేశ్వరరావు, మోడి రమేష్, మామిడి లక్ష్మీనారాయణ, తిప్పాన నీలయ్యరెడ్డి, పరపటి రామకృష్ణ, కప్ప ఎర్రయ్య పాల్గొన్నారు.

నారీ శక్తిపై విద్యార్థినిలకు అవగాహన

విశాలాంధ్ర - రణస్థలం : నారి శక్తిపై విద్యార్థినులంతా అవగాహన కలిగి ఉండాలని శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ సి హెచ్ వివేకానంద తెలిపారు. బుధవారం మండలంలో లంక పేట లో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో నారీ శక్తిపై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా భద్రత, మహిళల పై జరుగుతున్న దాడులు, గృహ హింస, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వేధింపులు, శక్తి యాప్ ఉపయోగం, మహిళ రక్షణకు గల చట్టాలు, సురక్ష క్యూ ఆర్ కోడ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి వివేకానంద మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి మహిళ సురక్షిత ప్రయాణం కొరకు ఆటోలకు సురక్ష క్యూ ఆర్ కోడ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చారని ఈ సురక్ష యాప్ ద్వారా ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు ఎటువంటి ఆపద, అత్యవసర పరిస్థితులలో క్యూ ఆర్ స్కాన్ చేయడం ద్వారా ఆటో, డ్రైవర్, యాజ మాన్యం యొక్క పూర్తి వివరాలు, వెళ్లే రూటు తదితర వివరాలు అందుబాటులోకి వచ్చి ఆపద నుంచి రక్షించుకోవడానికి చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. శక్తి యాప్ ప్రయోజనాలు అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జె.ఆర్ పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి పాఠశాల ప్రిన్సిపల్ హైమావతి సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తిరిగి రావాలి

విశాలాంధ్ర - టెక్కలి : జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని నెట్ బాల్ ప్రధాన కార్యదర్శి బాడాన నారాయణరావు అన్నారు. జాతీయ సౌత్ జోన్ నెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు ఈనెల 17,18,19,20 తేదీలలో తమిళనాడులోని నమ్మకల్ జిల్లాలో సౌత్ జోన్ ట్రెడిషనల్ పాస్ట్ 5 జాతీయ స్థాయి సౌత్ జోన్ చాంపియన్షిప్ జరుగుతుందని, విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఇటీవల రాష్ట్రస్థాయి ఎంపికలు జరిగాయని అన్నారు. అందులో శ్రీకాకుళం జిల్లా జట్టుగా ఎంపికైన క్రీడాకారులు పురుషులు కే సీతయ్య, వై యాదగిరి, మహిళలు యు పావని, కే జోస్న, సిహెచ్ రుక్మిణి, జె హేమలత, డి హేమలత జాతీయస్థాయి ఛాంపియన్షిప్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యక్షులు కే రఘునాధరావు, జాయింట్ సెక్రెటరీ కేకే రామిరెడ్డి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో చక్కగా ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టు ప్రతిభ చూపించే విధంగా నెట్ బాల్ రాణించాలని, విజయం సాధించి తిరిగి రావాలని క్రీడాకారులకు తెలియజేశారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

ఏడీఏ జగన్మోహన్‌రావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రైతులకు అందుబాటులో ఎరువులు సిద్ధంగా ఉన్నాయని టెక్కలి ఏ.డి.ఏ జగన్మోహన్రావు అన్నారు. బుధవారం మండలం లఖందిడి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా, డిఏపి ఎరువులు అన్ని రైతు సేవా కేంద్రాల్లో సిద్ధం చేశామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు వరి పంట యాజమాన్య పద్ధతులను, ఎరువులు వినియోగించే విధానం, కలుపు నివారణ వంటి అనేక సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి ఎస్.గోవిందరావు, ఎడిఓ బి.అరుణ, గ్రామ పెద్దలు కర్రీ అప్పారావు పాల్గొన్నారు.

కీటకాల వలనే లంపీ స్కిన్ వ్యాధి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పరిసరాల్లో కీటకాల ప్రభావం వలన పశువులకు లంపి స్కిన్ వ్యాధి సోకుతుందని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలం పాకివలస, మెండపేట, పొన్నానపేట తిలారు గ్రామాలలో సుమారు 376 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులనాశించే కీటకాలు అయినటువంటి దోమలు, కొనుసులు, ద్వారా ఈ లంపీ స్కిన్ వ్యాధి వ్యాప్తి చెందుతుందని, అధిక వేడి, తేమతో కూడిన వాతావరణం ఉన్న నెలలో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కొన్నిసార్లు రైతులు వ్యాధి సోకిన పశువులను ఇతర పశువులతో కలపడం వలన, వాటి దానా పాత్రలను అన్నింటిని కలిపి వినియోగించడం ద్వారా కూడా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. అందుకోసం రైతులు ఇటువంటి వ్యాధులు చోకినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వెంటనే సమీపంలో ఉన్న పశు వైద్యశాలకు తీసుకువెళ్లి చికిత్స చేయించాలని తెలిపారు. మంచి పశువులను వ్యాధి బారిన పడిన పశువుల నుంచి వేరు చేయాలని సూచించారు. అలాగే వ్యాధి బారిన పడిన పశువులను ఇతర ప్రదేశాలకు రవాణా చేయకూడదని, సంతలలో క్రయ, విక్రయాలను నిలిపివేయాలని,, వ్యాధి ప్రభావిత ప్రాంతం నుంచి పశువులు వలస వెళ్లకుండా చూడాలని, కీటకాల నియంత్రణ దోమతెరలు వినియోగించాలని, పశువులు తొట్టెలు, దానా పాత్రలు తరచూ శుభ్రం చేసుకోవాలని, వేపాకుతో ధూపం వేయాలని సూచించారు. వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో తమ సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉంటారని, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞ చైతన్య, బృంది శాంతారావు భాస్కరరావు, శంకర్ ఉన్నారు.

ప్రణాళికతో పలాస-కాశీబుగ్గ అభివృద్ధి : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : ప్రణాళిక బద్ధంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం నకు సంబంధించిన మాస్టరు ప్లాను వివరాలను కమిషనర్ నడిపేన రామారావు ఎమ్మెల్యే శిరీషకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిని ప్రణాళికా బద్ధంగా రాబోయే 20 సంవత్సరములలో అభివృద్ధిలో భాగంగా ఈ మాస్టర్ ప్లాన్ ను రూపొందించడం జరిగిందని చెప్పారు. మున్సిపాలిటీలో గల 25 రెవెన్యూ గ్రామాలు మరియు బయట ఉన్న 21 రెవెన్యూ గ్రామాలను కలుపుతూ పారిశ్రామిక, వ్యాపార, నివాస ప్రాంతాలుగా వర్గీకరిస్తూ జాతీయ రహదారిని కలుపుకొని జోన్ల వారీగా విభజించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌత శిరీషకు కమిషనర్ నడిపేన రామారావు వివరించారు. ఈ జంట పట్టణాలను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయుటకు వీలుగా 30,40,60,80 మరియు 100 అడుగులు ప్రతిపాదిత రహదారులతో ఈ మాస్టర్ ప్లాన్ తయారు బడిందని కమిషనర్ తెలిపారు.ఈ మాస్టర్ ప్లాన్ కి సంబంధించి గురువారం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేయబడుతుందని దీనిపై ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉంటే 30 రోజుల లోగా మున్సిపల్ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలసిందిగా కమిషనర్ కోరారు.

సరుకుల గిడ్డంగిలో తనిఖీ

నిర్వహించిన ఆర్డీవో సాయి ప్రత్యూష

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం జలుమూరు నిత్య అవసర సరుకులు గిడ్డంగిని శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈగిడ్డింగి నుండి రేషన్ డిపోలకు వెళ్తున్న బియ్యం తరుగుతో వస్తున్నాయని డీలర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేపట్టినట్లు ఆర్డిఓ తెలిపారు. చరకలను పరిశీలించి రికార్డులు కూడా స్వయంగా ఆర్డిఓ పరిశీలించారు. గిడ్డంగిలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు ఆమెతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీ అభ్యర్థి పరిశీలనలో మామిడి సత్యనారాయణ

విశాలాంధ్ర - జలుమూరు : శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానానికి కొత్త అభ్యర్థులను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి సత్యనారాయణ పేరును పరిశీలనలో ఉందని బాహాటంగా విమర్శలు వస్తున్నాయి. విద్యావంతుడుగా బాల్యం నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానిగా కొనసాగుతున్న మామిడి సత్యనారాయణ ఈ అవకాశం వస్తుందని ఆశతో కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర పార్టీ గుర్తింపు ఇస్తే జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి న్యాయం చేయగల సమర్థుడని పలువురు అంటున్నారు.

28న 'బుద్ధునితో నా ప్రయాణం' నాటక ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఈనెల 28న బుద్దిస్ట్ సోసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణా శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి వారి సమర్పణలో బుద్దినితో నా ప్రయాణం (అంబేద్కర్ బౌద్ధ ధర్మపున:ర్జీవణ నేపథ్యం) అనే తెలుగు నాటక ప్రదర్శణ ఉంటుందని దళిత బహుజన నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన గోడపత్రికను జిల్లా కేంద్రం అంబేద్కర్ విజ్ఞాన్ మందిరంలో బుద్దిస్ట్ సోసైటీ ఆఫ్ ఇండియా,దళిత ఆదివాశి బహుజన సంఘాల జెఏసి నాయకులు కల్లేపల్లి రామ్‌గోపాల్, తైక్వాండో శ్రీను, డాక్టర్ కంఠ వేణు, బోయిన మురళికృష్ణ,యజ్జల గురుమూర్తిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28న జిల్లా క్దేంరం శ్రీకాకుళంలో గల 80 అడుగుల రహదారిలో బృందావన్ ఫంక్షన్‌హాల్‌లో బుద్దినితో నా ప్రయాణం నాటిక ప్రదర్శణ జరుగుతుందని అంతా హాజరై విజయవంతం చేయాలని బహుజన నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బౌద్ధమంటేనే సంస్కారవంతమైన సంఘ జీవన విధానమని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్న బౌద్ధమైన భారతదేశం నిర్మాణం కొరకు యువత కృషిచేయాలన్నారు. ఈ నాటక ప్రదర్శణను జిల్లాలో ఉన్న బహుజనులు కుటుంబ సమేతంగా హాజరై తిలకించాలని పిలుపునిచ్చారు. ప్రదానంగా చదువుకున్న యువత ఎక్కువ మంది ఈ నాటక ప్రదర్శణను వీక్షించి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ఆదివాశి బహుజన సంఘాల జెఏసి నాయకులు పురుషోత్తంరాంబాబు, పెయ్యిల చంటి, సాంబారిక సూరినారాయణ,జోగినాయుడు,ముద్దాడ శేఖర్,బోయిన వికాసగౌతమ్, సిద్దార్థ, గోడె వెంకటనగేష్ , అబ్బాస్, కళ్యాణ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి ప్రకృతిని పరిరక్షించండి

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : లక్ష్మీ నర్సుపేట గ్రామంలో మోడల్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో “మా కా నామ్ ఏక్ పేడ్”కార్యక్ర్ మంలో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేసిన మొక్కలు ను విద్యార్థి -విద్యార్థీనీల తల్లిదండ్రులు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రమా దేవిబీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతబీ సామాజిక వేత్తబీ లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్‌బీదివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడుబీ సక్షం జిల్లా కన్వీనర్‌బీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి లయన్.డా. ఎం.కె.మిశ్రోబీ ఉపాధ్యాయులు ఎస్.రామారావుబీపి.లక్ష్మణరావుబీటి.ఉపేంద్రలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణం పరిరక్షణ చేసుకోవచ్చునని అందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి అని తెలిపారు.

ఘనంగా యూత్ స్కిల్స్ డే

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం కొత్తపాలెం కేజీబీవీ పాఠశాలలో యూత్ స్కిల్స్ డేను బుధవారం ప్రిన్సిపాల్ పొల్లాయి. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిణులకు యూత్ స్కిల్స్ డేపై అవగాహన కల్పించారు. అనంతరం చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య శిక్షకురాలు భావన సాయిశ్రీ, ఉపాధ్యాయునిలు, సిబ్బంది, విద్యార్థుణులు పాల్గొన్నారు.

బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయుడ్ని విముక్తిడిని చేయండి

ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ.రమణమూర్తి, జి.రమణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులతో బోధనేతర పనులు చేయించడంతో ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయలేకపోతున్నామని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, జి.రమణలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతిభవన్లో బుధవారం యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రభుత్వమైనా ఏమున్నది గర్వకారణం కాలాలు మారినా ప్రభుత్వాలు మారినా వస్తున్న ప్రభుత్వాలు మాత్రం ఒకటే ఎజెండా మాదిరిగా ప్రభుత్వ పాఠశాల మూతవేతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని ఆవేదన చెందారు. అందులో భాగంగానే ఉపాధ్యాయుడిని పూర్తిగా తరగతులకు దూరం చేస్తూ అనునిత్యం బోధన అభ్యసనకు ఆటంకం కలిగించే కార్యక్రమాలే పాఠశాలలో చేస్తూ బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. ఉపాధ్యాయుడిని బోధనకు దూరం చేసి ఇంతగా ఇతర కార్యక్రమాల్లో ఉండేలా చేయడం గతంలో ఎన్నడూ లేదని దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా మెగా పేరెంట్ సమావేశం ముగిసి నేటికీ ఆరు రోజులు కావస్తోంది కానీ ఆరోజు వీడియోలు, ఫోటోలు మరలా, మరలా అప్లోడ్ చేయండి అంటూ నేటికీ ఉపాధ్యాయుల మీద ఒత్తిడి చేస్తూనే ఉన్నారన్నారు. ఈ హంగామాలోపడి విద్యా మిత్ర కిట్లు అందజేయడంలో కూడా అధికారులు వైఫల్యం చెందారనీ, అయినప్పటికీ కూడా అనునిత్యం వారి ఆలోచనలు ఉపాధ్యాయుడిని బడిలో పాఠాలు చెప్పకుండా చేయడమే వారి పనిలా మారిందని ఆవేదన చెందారు. నిజంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోరుకునే వారు అయితే తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పరిమితి చేయాలని పేదరికంతో కొట్టుమిట్టాడే ప్రభుత్వ పాఠశాలల తల్లుల ఖాతాల్లో డబ్బులు వేయడం వారికి కొంత తోడ్పాటును అందించడం అవుతుంది కానీ లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి చదివించే కార్పొరేట్ పాఠశాల తల్లులు ఖాతాలలో డబ్బులు వేయడం వారికి తోడ్పాటు అందించడం ఎలా అవుతుందనీ ప్రహించారు. ఇది ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే ఎత్తుగడ కాదా అని తరగతి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తరగతి గదిలో తొమ్మిది నుండి నాలుగు గంటల వరకు ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఉండేలాంటి స్వేచ్ఛ వాతావరణం కల్పించండి ఇన్ సర్వీస్ ట్రైనింగ్ లన్ని కూడా స్కూల్ కాంప్లెక్స్ లెవెల్ కే పరిమితం చేయాలని చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.తశ్రీనివాసరావు, ఎమ్ మురళీధర్, ఎమ్.తేజ పలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

తోపుడు బళ్లు కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర - టెక్కలి : పండ్లు, కాయగూరలు అమ్ముకొని బ్రతికే తోపుడు బళ్లు కార్మికులుగా గుర్తించి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి సంక్షేమ కార్యక్రమాలు అమలు పర్చాలని సిఐటియు నాయకులు కొల్లి యల్లయ్య, నంబూరు షణ్ముఖరావులు డిమాండ్ చేశారు. మండలంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం ఫుట్పాత్ వర్కర్స్ అయిన తోపుడు బళ్లు కార్మికుల సంఘం ఉర్జాన మాధవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు చూపి రోడ్ ప్రక్కన జరిగే వ్యాపారం పోయిందని, వీధి విక్రయ దారులుగా బ్రతికే మాకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం లభించుట లేదని, నిత్యావసర వస్తువుల ధరలు తోపాటు విద్యుత్ చార్జీలు, ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నా పూర్తిస్థాయిలో వైద్యం లభించుట లేదని, గ్రామ పంచాయతీ నుండి కూడా ఎటువంటి సహాయం లభించుట లేదని అన్నారు. యూనియన్ సభ్యులు చందాలతో కొద్ది మేరకు కార్మికుల సంక్షేమం చూచుకొంటున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఐక్యతతో మరింత సంఘ బలాన్ని పెంచుకుందామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్.వరదరాజు, యు.మాదవరావు, షిల్లా క్రిష్ణమూర్తి, బి.తారకేశ్వరరావు, గిన్ని శ్రీను, యు.రామారావు, జె.మల్లేశ్వరరావు, డి.లవ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని ఉండవల్లి నివాసంలో బుధవారం పాతపట్నం నియోజక వర్గ ముఖ్య నాయకులతో కలిసి పాతపట్నం నియోజక వర్గం శాసన సభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు కలిసి పాతపట్నం నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధి చెందేందుకు పూర్తిసహాయ సహకారంలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నియోజకవర్గంలో బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను మంజూరు చేయాలని అదే విధంగా పాలిటెక్నికల్ కళాశాల మంజూరు వేగవంతం చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యే వినతులను స్వీకరించిన లోకేష్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.

పటిష్టవంతంగా అంగన్వాడి కేంద్రాలు పని చేయాలి
సీడీపీవో శోభారాణి

విశాలాంధ్ర - పోలాకి : గ్రామస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాలు మరింత పటిష్టవంతంగా పనిచేయాలని నరసన్నపేట సిడిపిఒ శోభారాణి అన్నారు. మండలంలో గంటపేట, మునసుబు పేట, గంగివలస పలు కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కేంద్రాలను సమర్థవంతంగా పని చేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారాలను సకాలంలో అందజేయాలని కోరారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల్లో రికార్డులు స్టాకులను పరిశీలించారు.

కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చినబాడం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన సంఘటనతో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు తీరును నిరసిస్తూ మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్టేషన్ ఎదుట వైసీపీ నాయకులతో కలసి బైఠాయించారు. మంగళవారం రాత్రి చిన్నబడాం గ్రామంలో టిడిపి, వైసీపీ వర్గీయుల మధ్య జరిగిన కోట్లాటలో ఈ సంఘటనకు సంబంధం లేని ముగ్గురు వ్యక్తులను విచారణ పేరిట స్టేషనుకు రాత్రి తీసుకువచ్చి విడిచిపెట్టకపోవడంపై మాజీ మంత్రి అసహనం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులతో కలసి పోలీసులను నిలదీశారు. కాశీబుగ్గ చినబడాం గ్రామంలో మంగళవారం రాత్రి పాత సినిమా థియేటర్ వద్ద ఉన్న కొత్తమ్మ తల్లి అమ్మవారి సంబరం జరుగుతున్న సమయంలో టిడిపి నాయకులు అవినాష్, సంతోష్, మౌళి, అదే

ప్రాంతంలో ఉన్న కొవ్వూరు సుబ్బారావు మధ్య కొట్లట జరిగింది. దీంతో టిడిపి నాయకులు కాశీబుగ్గ పోలీసులకు పిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా గొడవ జరిగిన వద్ద లేని వారిని పోలీసులు స్టేషన్ కు తీసుకు రావడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కౌన్సిలర్ భర్తతో పాటు మరో ఇద్దరు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. విచారణ అనంతరం ఉదయాన్నే విడిచిపెడతామని ఎందుకు విడిచి పెట్టలేదని ప్రశ్నించారు. గాయపడిన టిడిపి కార్యకర్తలు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదు చేశామని పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నం చేయడంతో అప్పలరాజు పోలీసులు మధ్య మాటల యుద్ధం జరిగింది. గొడవ వద్ద లేని వ్యక్తులను తీసుకురావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ విధులకు ఆటంకం కలిగించవద్దని సిఐ పి. సూర్యనారాయణ, రూరల్ సిఐ తిరుపతిరావు కోరడంతో అప్పలరాజు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేకపోతే మళ్లి వచ్చి ధర్నా చేస్తానని హెచ్చరించారు. తన అనుచరుతో కలిసి వెనుదిరిగారు.

ఎస్పి విచారణ చేపట్టాలి : సీదిరి

చిన్నబాడాం కోట్లాటలో సంబంధం లేని వ్యక్తులను టార్గెట్ చేస్తూ కేసులు కట్టడంపై జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి బాధిత కుటుంభాలకు న్యాయం చేయాలని మాజీ మంత్రి సీధిరి అప్పలరాజు కోరారు. ఇలాంటి గొడవల వల్లే గ్రామాలలో రెండు గ్రూపులుగా తయారు అవుతున్నాయని, సమస్యాత్మక గ్రామాలలో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించాలని, తప్పు చేస్తే కేసులు నమోదు చేయాలని, గొడవకు సంభందం లేనిపై కేసులు కట్టడం సరికాదని మాజీ మంత్రి సిధిరి ఆవేదన వ్యక్తం చేశారు.

పనిచేయని పరికరాలతో వంశధార అధికారులు అవస్థలు

విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు మండలం వంశదార ఎడమ ప్రధాన కాలువ పెద్దదూగాం వద్ద ఉన్న నరసన్నపేట మెయిన్ బ్రాంచ్ ఛానల్ తలుపులు ఎత్తేందుకు అధికారులు రైతులు పడుతున్న బాధలన్నీ నీకు ప్రాంతానికి నీరు వెళ్లేందుకు ఇక్కడ ఏర్పాటు చేసిన షట్రాలను ఎత్తెందుకు రైతులు అధికారులు బుధవారం పడిన బాధలు అన్నీ ఇన్ని కావు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు కనీసం ఇటువంటి సమస్యలను పరిష్కరించకపోవడం వలు రైతులు ఆందోళన చెందుతున్నారు. అవసరం వచ్చినప్పుడు మీరు లేనప్పుడు నిలుపుదల చేయాలంటే ఎంతో కష్టపడవలసి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి వీటిని మరమ్మత్తులు చేయాలని కోరారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలంలోని మాణిక్యపురం పీడరు నందు ఆర్డిఎస్-ఎస్ పనుల నిమిత్తం తే. 18.07.25 దిన శుక్రవారం సబేస్టేషన్ పరిధిలోని గ్రామాలైన మాణిక్యపురం, ప్రధాన పుట్టుగ, కాకర్లపుట్టుగ, కణితిపుట్టుగ గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగునని పలాస విద్యుత్తు శాఖ ఈఈ జి.యజ్ఞేశ్వం రావు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, గృహ విద్యుత్తు కనెక్షన్ల వారు సహకరించాలని కోరారు.

పోలాకి మండల ఏపీటీఎఫ్ సంఘం మాజీ అధ్యక్షులు మృతి

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో గంగివలస గ్రామానికి చెందిన గురిబిల్లి గంగాధర్‌రావు మాస్టర్ ఇటీవల కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ మంగళ వారం రాత్రి స్ట్రోక్ వచ్చి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన వయసు 77 సంవత్స రాలు ఈయన గతంలో పోలాకి మండల ఏపీటీఎఫ్ సంఘం మాజీ అధ్యక్షులుగా పని చేశారు. ఈయన గతంలో సంగీత కళాకారుడుగా సన్మానాలు పొందారు. ఈయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ గ్రామస్తులు సంతాపం తెలిపారు.

కంప్యూటర్ అకౌంటెన్సీలో 23 నుంచి ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో కంప్యూటర్ అకౌంటెన్సీలో మహిళలకు ఈ నెల 23 నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సంస్థ డైరెక్టర్ ఎన్. రాంజీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 38 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎంఎస్ ఆఫీస్, ట్యాలీ, జీఎస్టీపై శిక్షణ ఉంట ఉందన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని గ్రామీణ ప్రాంతానికి చెందిన 19-45 ఏళ్ల లోపు మహిళలు ఈ కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్లు 77021 80537, 95534 10809కు సంప్రదించాలన్నారు.

చెత్త సేకరణపై అవగాహన

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం కొంగరాం గ్రామంలో బుధవారం పొడి తడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్.హరిహరరావు మాట్లాడుతూ చెత్త పేరుకుపోవడం వల్ల పలు అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్క లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండ రవి. నక్క లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పాలిసెట్ తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పాలిసెట్ -2025 ప్రవేశాలకు తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైనట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల(శ్రీకాక ళం), సహాయ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె.నారాయణరావు తెలిపారు. తొలి విడత కౌన్సెలింగ్కు హాజరై సీటు పొందిన విద్యార్థులు తిరిగి బ్రాంచ్, కళాశాల మారాలను కున్నవారు ఆప్షన్లను ఇచ్చు కోవచ్చున్నారు. ఇప్పటి వరకు కౌన్సెలింగ్‌కు హాజరుకాని విద్యార్థులు ఈ నెల 17 నుంచి 19వ తేదీలోగా ప్రాసెసింగ్ ఫీజును చెల్లించాలన్నారు. ఈ నెల 18 నుంచి 20వ తేదీలోగా సహాయ కేంద్రంలో సర్టిఫికేట్ల పరిశీలన పూర్తిచేసుకుని, కళాశాలలు, బ్రాంచ్ల ఎంపికకు ఆప్షన్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 21న సీట్లు కేటాయిస్తారని. ఈ నెల 24 నుంచి 26వ తేదీలోగా ఆయా కళాశాలల్లో రిపోర్ట్ కావాలన్నారు.

కలెక్టర్‌కు లయన్స్ క్లబ్ అభినందనలు
జీడిపప్పుకు జాతీయ గుర్తింపు పొందడంపై హర్షం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వన్ నేషన్ వన్ ప్రొడక్ట్ విభాగంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన జీడిపప్పు దేశస్థాయిలో గుర్తింపు పొందిన నేపథ్యంలో, జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు లయన్స్ క్లబ్ హర్షవల్లి సభ్యులు అభినందనలు తెలిపారు. జిల్లాలో జీడిపప్పు ప్రధాన పంటగా జీవనాధారంగా జీవించే రైతులకు ప్రోత్సాహకాలు కల్పిస్తూ, పంట అభివృద్ధికి చర్యలు తీసుకున్న కలెక్టర్ గారు అందుకున్న అవార్డు పట్ల జిల్లా వాసులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హర్షవల్లి లయన్స్ క్లబ్ సభ్యులు కలెక్టర్‌ను గౌరవంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డా. మెడిసెట్టి సత్యస్వరూప్, ఫౌండర్ లయన్ హరికా ప్రసాద్, వాకర్స్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ శాసపు జోగినాయుడు, ఛైర్మన్ లయన్ చందక్ నీహార్ నాయుడు, కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్లు జాబితా కోసమే బీఎల్‌ఓల శిక్షణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీ కోసమే బూత్ స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయి ప్రత్యూష తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు ఆరువ రోజు బుధవారం శ్రీకాకుళం నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రం 200 నుంచి 251 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమం రెవెన్యూ గెస్ట్ హౌస్ లో సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఓటర్లు జాబితా పైన, క్లెయిమ్స్ పైన, బి ఎల్ ఓ అప్లికేషన్, ఈ సి ఐ వెబ్సైటు పై అవగాహనా శిక్షణా ఇవ్వడం నిర్వహించారు. అలాగే బూత్ లెవెల్ అధికారులకు ఆన్లైన్ లో ఈసీఐ వారి ద్వారా పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వే విధానం పై అవగాహనా నిర్వహించడం జరిగిందని, అలాగే సర్టిఫికెట్ లు ఇచ్చినట్లు చెప్పారు. ఈ శిక్షణలో తహసీల్దార్ ఎస్. గణపతిరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్, జి. కె. శ్రీనివాసరావు, బూత్ లెవెల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ
పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి

విశాలాంధ్ర - పలాస : మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ చేసుకోవచ్చని పలాస జూనియర్ సివిల్ జడ్జ్ యు మాధురి అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశం మేరకు బుధవారం మధ్యవర్తిత్వం - దేశం కోసం అనే అంశంపై పలాస మండల న్యాయ సంఘం మరియు జూనియర్ సివిల్ జడ్జి మాధురి అధ్యక్షతన న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది మరియు కక్షిదారులతో కలిసి పలాస జూనియర్ జడ్జి కోర్టు నుంచి ప్రత్యేక ర్యాలీ నిర్వహించి ప్రజలకు మధ్యవర్తిత్వంపై కరపత్రాలు అందచేసారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాధురి మాట్లాడుతూ కోర్టులో అసంపూర్తిగా ఉన్న కేసులు మధ్యవర్తిత్వం నిర్వహించుకుని చర్చల ద్వారా ఆ సమస్యకు 90 రోజులలో పరిష్కరించుకొని ఉపశమనం పొందవచ్చని తెలిపారు. అంతే కాకుండా పలాస కోర్టులో న్యాయవాదుల్లో కొంతమంది జిల్లా కోర్టులో శిక్షణ పొందిన వారు ఉన్నారని మధ్యవర్తిత్వం నిర్వహించుకోవడం పై ఆసక్తి ఉన్న వారు శిక్షణ పొందిన న్యాయవాదుల ద్వారా త్వరగా కేసులు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు చేపడతారని తెలిపారు. అంతే కాకుండా దీనిని ఒక మాధ్యమంగా వినియోగించుకోవచ్చునని,కోర్టు ఆవరణలో కూడా మధ్యవర్తిత్వం కొరకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణ పొంది న్యాయవాదుల ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని జడ్జి యు మాధురి తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ గని, ఉపాధ్యక్షులు బి కేర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజ్, తాండ్ర మురళీమోహన్, ఏజీపీ పిండి వెంకట్రావు, ఎన్ విశ్వేశ్వరరావు, కోత రజిని కుమార్, జి ప్రభాకర్ రావు, ఎల్ చంద్రశేఖర రావు కే దేవరాజు, బి రవికుమార్ చిట్టిబాబు, వి రవి,డి మోహన్ రావు లోకేశ్వరరావు,శ్రీనివాస్ రావు, వలంటీర్ సునీల్ కుమార్ కోర్టు సూపర్డెంట్ కే కృష్ణ, కోటి కానిస్టేబుల్ మరియు కోర్టు సిబ్బంది లక్షీదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పలాస పీఎసీఎస్ అధ్యక్షులుగా వంకల కూర్మారావు

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా మండలం లొద్దబద్ర గ్రామానికి చెందిన వంకల కుర్మారావు నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు అందుకున్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకంటే ఏ స్థాయికి గౌతు కుటుంబం తీసుకొని వెళ్తారో చెప్పడానికి పలాస పిఎసిఎస్ పదవులు నిదర్శనమని అన్నారు. మొదట నుండి పార్టీ కు గౌతు కుటుంబంకు విధేయులుగా ఉన్న సర్పంచ్ ప్రతినిధి వంకల కూర్మారావు పలాస పిఎసిఎస్ చైర్మన్ పదవి అలాగే డైరెక్టర్లుగా బొడ్డపాడు గ్రామానికి చెందిన బొడ్డు దుష్యంత్, బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన సుధాకర్ ను నియమించడం పట్ల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వీరికి దుశ్శలువాతో సత్కరించి ధ్రువీకరణ పత్రం అందించారు. అలాగే పలాస నియోజకవర్గ సమన్వయ కర్త వెంకన్న చౌదరి పదవులను అధిరోహించిన వారికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ , పార్టీ మండలం అధ్యక్షులు కుత్తు లక్ష్మణ్ కుమార్ , మాజీ అధ్యక్షులు తమ్మినేని గంగారాం ,మున్సిపాలిటీ నాయకులు లొడగల కామేష్ , ఎఎంసీ చైర్మన్ మల్లా శ్రీను, గాలి కృష్ణారావు, మందస మండలం నాయకులు దాసరి తాతారావు, క్లస్టర్ -4 ఇంచార్జి మురుపింటి కుమార్ రాజ్, యూనిట్ ఇంచార్జి లు జొగానా దశరదరావు, కుత్తు ప్రకాష్, మురుపాలా నాగయ్య,యర్రా వెంకట్, బొడ్డపాడు గ్రామ పంచాయతీ టీడీపీ నాయకులు కిక్కర ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఈసెట్ తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పాలిటెక్నిక్ పూర్తిచేసిన విద్యార్థులు బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించిన ఏపీ ఈసెట్-2015 తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) ప్రిన్సిపాల్, సహాయ కేంద్రం సమన్వయ 0కర్త డాక్టర్ కె.నారాయణరావు తెలిపారు. తొలి విడతలో సీటు పొందిన విద్యార్థులు కళాశాల మారాలనుకునేవారు వెబ్ ఆప్షన్లను ఇచ్చుకోవచ్చున్నారు. అలాగే తొలి విడత కౌన్సెలింగ్ కు హాజరుకాని వారు కూడా ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ఆన్లైన్లో సర్టిఫికేషన్ పరిశీలన పూర్తిచేసుకోవాలన్నారు. ఈ నెల 18,19 తేదీల్లో ఆన్లైన్లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, సర్టిఫికేట్లు పరిశీలన హార్తి చేయాలన్నారు. ఈ నెల 18 నుంచి 20వ తేదీలోగా వెబ్ ఆప్షన్లను నమోదుచేసుకోవాలని, అలాగే 21న ఆప్షన్లను మార కోవాలన్నారు. ఈ నెల 22న సీట్ల కేటాయింపు. 23 నుంచి 25వ తేదీలోగా సీటు పొందిన కళాశాలలో రిపోర్ట్ చేయాలన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించిన సీఎం చంద్రబాబు
మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - మందస : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ప్రజలకు వంచన చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊపులోకి దించారని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విమర్శించారు. బుధవారం మందసలో నిర్వహించిన మందస మండల స్థాయి వైసిపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు హామీలు కూటమి ప్రభుత్వం గాలిలో కలిపేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీలతో అన్ని వర్గాల ప్రజలను ఉద్యోగులను కార్మికులను రైతులను నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పాలనలో అవినీతి తాండవిస్తుందని భూ కబ్జాలు పెరిగిపోయాయని ప్రభుత్వ నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తున్న వారిని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూ కబ్జాలు దోపిడీ దౌర్జన్యాలు పెరిగిపోయాయని ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తూ నిరంకుశంగా పాలన సాగించి అణచివేత చర్యలను కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో బడ్జెట్ లోపల బడ్జెట్ బయట ఎడాపెడా అప్పులు ఏడాది పాలనలో చేశారని ప్రతి మంగళవారం అప్పులు చేయడమే కూటమి సర్కార్ లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు కూటమి సర్కార్ 1,86 వేల 112 రూపాయలు ఏడాది పాలనలో అప్పులు చేసిందని ఇది కాకుండా ప్రతి మంగళవారం అప్పులు చేస్తుందని అన్నారు. సూపర్ సెక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఉచిత వంట గ్యాస్ తల్లికి వందనం పథకం లబ్ధిదారులకు డబ్బులు సక్రమంగా చెల్లించకుండా మోసం చేసిందని అన్నారు ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకం కింద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందవ్వకుండా హామీలతో కాలం గడుపుతోందని దీంతో పేద విద్యార్థులు ఉచిత విద్యకు దూరమవుతున్నారని ఆరోగ్యశ్రీ పథకం ప్రభుత్వం నిర్వీర్యం చేసి పేదలకు ఉచిత వైద్యం దక్కకుండా రకరకాల నిబంధనలు విధిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నెల విద్యుత్ చార్జీలు ఇష్ట రాజ్యాంగ పెంచి ప్రజలను వ్యాపార వర్గాలను కూటమి సర్కార్ మోసం చేసిందని విద్యుత్ చార్జీలు పెరగడంతో సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దగా పాలనకు ప్రజలు ఎండగట్టాలని కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపి కార్యకర్తలు అభిమానులు గ్రామాల్లో వైసిపి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మందస మండల వైసిపి అధ్యక్షులు డి జానకి రావు మందస ఎంపిపి డొక్కరి దానయ్య యాదవ్ జడ్పిటిసి సవర చంద్రమ్మ వైసిపి నాయకులు చింతాడ గణపతి కర్రీ గోపాలకృష్ణ బత్తిని లక్ష్మణ్ కిషోర్ కుమార్ సిందిరి జగన్ అందాల శేషగిరి తదితరులు ముఖ్య నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం సమస్య పరిష్కారానికి అత్యుత్తమ మార్గం
జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా

విశాలాంధ్ర - శ్రీకాకుళం : కక్షిదారుల సమస్యలను స్వచ్ఛందంగా, త్వరితగతిన, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే శ్రేష్ఠ మార్గం మధ్యవర్తిత్వం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా అన్నారు. న్యాయ వ్యవస్థపై భారం తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళం బార్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన "మధ్యవర్తిత్వంపై న్యాయ విజ్ఞాన సదస్సు"లో ఆయన ప్రసంగిస్తూ, ఇది పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ. దీనిలో న్యాయస్థానం జోక్యం లేకుండా కక్షిదారుల మధ్య ఒప్పందం కుదురుతుంది. మధ్యవర్తి సూచనలతో షరతులు రూపొందించి, స్పష్టమైన ఒప్పంద పత్రాన్ని తయారు చేస్తారు. ఇది ఆంతరంగికమైన, స్నేహపూర్వక పరిష్కార విధానమని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు భవనం నుండి డే అండ్ నైట్ కూడలి వరకు భారీగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ విద్యార్థులు, కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా మధ్యవర్తిత్వంపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. సదస్సును న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. హరిబాబు నేతృత్వంలో నిర్వహించారు. అనంతరం మధ్యవర్తిత్వానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు పి. భాస్కరరావు, సిహెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ఎస్.ఎం. ఫణికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. శివప్రసాద్, కార్యదర్శి పి. దామోదర్ రావు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడమే ముఖ్యమంత్రి ఎజెండా
టెక్కలి వైసీపీ ఇంఛార్జ్ తిలక్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్రంలో ప్రజలను మోసం చేయడమే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎజెండా అని వైఎస్ఆర్సిపి టెక్కలి ఇన్చార్జ్ పేడాడ తిలక్ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సంపత్ రావు హేమ సుందర్ రజు అధ్యక్షతన బుధవారం బాబు షూరిటీ మాసం గ్యారంటీ, రీ...కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిలక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో మంత్రి అచ్చం నాయుడు గ్రావెల్, మైనింగ్ దోపిడీ చేస్తున్నారని, గత ప్రభుత్వంలో అందరికీ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఎలా తొలగించాలో అనే ఆలోచనలు తప్ప ప్రజల మంచి కోసం మంచి ఆలోచన చేయడం లేదని, సూపర్ సిక్స్ పథకాలకు కోసం ఎవరైనా అడిగితే బెదిరిస్తూ, అక్రమ కేసులు పెడుతున్నారు అని ఆయన ఆరోపించారు. కోటబొమ్మాళి మండలంలో భూకబ్జాలు ల్యాండ్ మాఫియా ఎక్కువగా జరుగుతున్నాయని, రెవెన్యూ, పోలీస్ అధికారులు అన్యాయంగా ప్రవర్తిస్తున్నారని, అధికార పార్టీ నాయకులు చేస్తున్న దోపిడీలకు అండగా నిలుస్తున్నారు. అటువంటి అధికారులను వదిలే ప్రసక్తి లేదన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అక్రమాలు, అవినీతి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియ పరచాలని కోరారు. మూలపేట పోర్ట్ ఏర్పాట్లు మన ప్రాంతంలో జగన్ తన అభివృద్ధి మార్కులు చూపించారని, మీరు ఏం చేశారో చెప్పండి అని కింజరాపు కుటుంబాన్ని ప్రజలు నిలదీసేలా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు ,జడ్పిటిసి సభ్యుడు దుబ్బ వెంకటరావు, ఎంపీపీ రోనంకి ఉమామల్లేశ్వరరావు జిల్లా పార్టీ కార్యదర్శులు పొన్నడ మోహన్రావు, బొడ్డు వెంకటరమణ, ఆర్.శివారెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీల అధ్యక్షులు సింగుపురవు వినోద్, ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంటల బీమా ఆవశ్యకతపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - టెక్కలి : పంటల బీమా ఆవశ్యకత పై రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె. జగన్మోహన్ అన్నారు. మండలంలోని అయోధ్యపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వరి సాగు పద్ధతుల్లో ఎద మరియు నాట్లు వేసే విధానంలో కలుపు నివారణ చర్యలు రైతులకు వివరించారు. మేలైన, నాణ్యమైన దిగుబడులు సాధించడానికి రైతులు పాటించవలసిన ఎరువుల యాజమాన్య పద్ధతులు పై తెలిపారు. పంటల బీమా ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. రైతులు డ్రోన్ తో పిచికారీ విధానం అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్లవన్ కుమార్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి : వైద్యాధికారి ఫరూక్ హుస్సేన్

విశాలాంధ్ర - హిరమండలం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని వ్యక్తి గత పరిశుభ్రత చాలా అవసరమని హిరమండలం పీహెచ్‌సి వైద్యా ధికారి డా. ఫరూక్ హుస్సేన్ ప్రజలకు సూచించారు. బుధవారం హిర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పెద్దగూడ గ్రామ పంచాయతీ లో గల దబ్బగూడ, పొలంగూడ, బలదగూడ, పాండ్రమానుగూడ పెద్దగూడ గిరిజన గ్రామాలను వైద్యాధికారి, వైద్య సిబ్బంది సందర్శించారు. అక్కడిగిరిజనులు ఆరోగ్య సమస్యల గురించి విచారణ జరిపి తాగునీరు సరఫరా బావుల్లో క్లోరినేషన్ తదితర పనులు నిర్వహించారు. ఈ వర్షా కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల్ గురించి వివరించారు. పెద్ద గూడ లో 104 సంచారమొబైల్ వ్యాన్ ద్వారా వైద్య సేవలు అందజేసి ఉచిత మందులు అందజేశారు. అందరికీ బీపీ, షుగర్, ఫీవర్ సర్వే తదితరనిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది. సిహెచ్ఓటి రామారావు, ఎంఎల్‌హెచ్ పీ.అశోక్ హెల్త్ అసిస్టెంట్ జి.రామారావు, 104 సిబ్బంది -శివ అప్పారావు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ మరింత ఉధృతం చేస్తాం
మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

విశాలాంధ్ర - కవిటి : బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో మరింత ఉధృతంగా ప్రచారం చేసి టీడీపీ మోసాలను ప్రజలకు వివరిస్తామని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం తన స్వగృహం బల్లిపుట్టుగలో విలేకర్లతో మాట్లాడుతూ బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ 3వ దశ కార్యక్రమంను మండల కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా 19వ తేదీన కంచిలి టౌన్, మార్కెటు యార్డులోన, 20వ తేదీన కవిటి మండలంలో అగ్నికుల క్షత్రియ భవనంలోన, అదే రోజు సాయింత్రం 3 గంటలకు సోంపేట మండలం సోంపేట టౌన్ శైలజ కళ్యాణ మండపంలో చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవిటి వైకాపా మండల అధ్యక్షులు కడియాల ప్రకాష్, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, ఎంపీటీసీ దుద్ది ధర్మ పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి వేలం పాట వాయిదా

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం నారాయణ వలస గురువారపు సంత వేలం పాట ముచ్చటగా మూడోసారి వాయిదా పడింది. మొదట ఈనెల ఈనెల 10వ తేదీన పాట వేలంపాటకు అధికారులు సిద్ధం కాగా, బుధవారం పాతదారులు ఎవరు హాజరు కాలేదు. దానిని మళ్లీ 14వ తేదీ పాడేందుకు ప్రకటించినప్పటికీ ఆ రోజు కూడా ఎవరు హాజరు కాకపోవడంతో మళ్లీ 16వ తేదీకి అధికారులు వాయిదా వేశారు. అయితే 16వ తేదీ బుధవారం నాడు కూడా పాతదారులు ఎవరు హాజరు కాలేదు. దీంతో నేటి నుండి అధికారులే సంతలో ఆశీలు వసూలు చేయడం జరుగుతుందని ఎం.పీ.డీవో కుప్పిలి ఫణిద్ర కుమార్ తెలిపారు. పాతదారులు హాజరు కక వాయిదాలు పడుతుండడంతో మండల పరిషత్ కు నష్టం వాటిల్లుతుందని, ఈ నేపథ్యంలో అధికారికంగా తామే ఆశీలు వసూలు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇది మరో రెండు, మూడు వారాలు కొనసాగిస్తామని, పాతదారులు సిద్ధమైతే మళ్లీ పాత ఎప్పుడన్నది తుది ప్రకటన విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

ఎయిర్ పోర్టు ఏర్పాటుతోనే పలాస ప్రాంతం అభివృద్ధి : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజవర్గంలో కార్గో ఎయిర్ పోర్టు ఏర్పాటు జరడంతోనే పలాస ప్రాంతం అభివద్ధి సాదించగలదని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస కార్యాలయంలో కార్గో ఎయిర్ పోర్ట్ పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంగా శ్రీకాకుళం జిల్లా అభివద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెనాయుడుల ఆలోచన విదానం వల్లే నేడు బావనపాడు పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతుందని, ఆ దశలోనే పలాసలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో అభివద్ధి చెందుతుందన్నారు. అంతే కాకుండా రైతుల పిల్లలకు ఉద్యోగాలు, భూములకు విలువ పెరగడం జరుగుతుందన్నారు. ఎవరో నలుగురైదుగురు మూరు?లు మాట్లాడినంత మాత్రాన ఎయిర్ పోర్టు నిర్మాణం నిలిచిపోయే పరిస్థితి లేదన్నారు. భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారంతో పాటు వారి పిల్లలకు ఉద్యోగాలతో పాటు ఇంకేమి కావాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మనం కోరుతూ మందుకు వెళదామన్నారు. పలాసకు ఎయిర్ పోర్టు వస్తే మనకే మేలు జరుగుతుందని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. తాను కూడా పలాస నియోజకవర్గాన్ని అభివద్ధి చేయాలనే నినాదంతోనే పని చేస్తున్నానన్నారు. అనంతరం ఆర్డీఓ జె.వెంకటేష్, మాట్లాడుతూ కార్గో ఎయిర్ పోర్టు కోసం 1200 ఎకరాలు సేకరిస్తున్నామని అందులో 200 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా, మిగిలిన 1000 ఎకరాలు జిరాయితీ భూముల నుంచి సేకరిస్తున్నామన్నారు. వజ్రపుకొత్తూరు, మందస మండలాల పరిధిలో ఉన్న మెట్టూరు, అనకాపల్లి, చీపురవల్లి గ్రామాలలో ఎక్కువ శాతం భూమి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడ కూడా గ్రామాలకు ఇబ్బందులు లేకుండా భూములను సేకరిస్తున్నామన్నారు. ఎయిర్ పోర్టుకు సంబంధించి నిర్మాణానికి మూడు విడతలుగా భూ పరీక్షలు చేయాల్సి ఉండగా ప్రస్తుతం 25 కిలోమీటర్లు మేర ఎటువంటి కొండలు, విద్యుత్ లైన్లు లేకుండా సర్వే చేస్తున్నామన్నారు. రైతులు నష్ట పరిహారం కింద కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, నష్టపరిహారం కోసం చర్చించడం లేదని ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం కోసం తరువాత చర్చిస్తామన్నారు. గ్రామాలలో ఇతర వ్యక్తులు వచ్చి ఎవరైన తప్పుడు ప్రచారాలు చేస్తే వాటిని నమ్మవద్దని అన్నారు. రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ఎయిర్ పోర్టు నిర్మాణం వల్ల ఆయా ప్రాంతం అభివద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల తాహిసిల్దార్లు ఎం.శ్రీకాంత్, డి.సీతారామమూర్తి, టి.కళ్యాణచక్రవర్తి, పలాస టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగెడ్డ వెంకన్నచౌదరి, టడిపి నాయకులు విఠల్, దువ్వాడ హేమబాబు చౌదరి, సూరాడ మోహనరావు, రట్టి లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ధనుపురంలో వైసీపీ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలో ధనుపురం గ్రామం లోబుధవారం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో జరిగింది ఇందులో భాగంగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ, రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ కమిటీ మెంబర్ మరియు పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు ఈ సమావేశం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అంద వరం సురేష్. ధనుపురం మాజీ డైరెక్టర్ అంగూరు భాస్కరరావు, ఎంపీటీసీ లూకాలాపు సావిత్రి, ప్రసాద్, మాజీ ధనుపురం సర్పంచ్ మామిడిగంగాధర్, మాజీ జడ్పీటీసీ ప్రతినిధి లోలుగులక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు బెవర గంగాధర్, సర్పంచ్ లు మూకల చిన్నయ్య, వంజరాపు చిరంజీవి, వంజరాపు జ్యోతి శిమ్మా పాపయ్య మీసాల రామారావు, మాజీ.సర్పంచ్లు మీసాల శంకర్, బలగ నాగు,ధనుపురం, చైర్మన్ కృష్ణారావు,పెద్దగూడ సర్పంచ్ ప్రతినిధి సవర శైలేష్, వైసీపీ సీనియర్ నాయకులు, నడిమింటి కృష్ణ,పుల్లా వెంకటరమణ, పుప్పాల మురళి, పతివాడ వెంకటరమణ, వాకాడ నరసింహారెడ్డి, కేవలం నరసింహమూర్తి, సదాశివుని రామ్ శంకర్, సైలాడ పాపారావు, నక్క ఆనందు, ఉంకుల కృష్ణ, వెలమల బాలరాజు, మండల వైఎస్ఆర్ పార్టీ ఉపాధ్యక్షుడు సిమ్మా తేజ, నియోజకవర్గ కార్మిక విభాగ అధ్యక్షుడు చక్క బాలకృష్ణ, ధనుపురం బూత్ కన్వీనర్ తేజ, మండల కార్యదర్శి బైతు మురళి, పోలాకి చందు, రాడా లక్ష్మీనారాయణ, కలమట పాల్గన, పోలాకి నరేష్,పొట్నూరు సింహాచలం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.త

పీ4 కార్యక్రమం విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ఏ2047లో భాగంగా జిల్లాలో చేపట్టిన ఈ కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన శిక్షణ సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం కన్సల్టెంట్ బి. బలరాం బంగారు కుటుంబాల ఎంపిక, దత్తత విధానాలపై అధికారులకు సవివరంగా వివరించారు.

దత్తత ప్రక్రియలో జాప్యం వద్దు...

జిల్లాలో ఇప్పటివరకు గుర్తించిన 75,566 బంగారు కుటుంబాల్లో కేవలం 9,494 కుటుంబాలు (12.56శాతం) మాత్రమే దత్తతకు ఎంపికయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. పలాస, జి.సిగడంలలో దత్తత శాతం చాలా తక్కువగా ఉండగా, మెళియపుట్టిలో 100శాతం, శ్రీకాకుళం (అర్బన్)లో 94.98% పురోగతి నమోదైందని తెలిపారు. ఆగస్టు 15 నాటికి దత్తత ప్రక్రియ పూర్తి కావాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. డేటా ఎంట్రీలో తప్పు ఉండరాదని, కొన్ని మండలాల్లో మార్గదర్శకుల గుర్తింపు ఆలస్యం అవుతుండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

జూలై 18 నుంచి గ్రామ, వార్డు సభలు...

బంగారు కుటుంబాల తుది జాబితా తయారీకి జూలై 18 నుంచి 25లోగా గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబితాను సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశీలించి, అవసరమైతే కొత్త కుటుంబాలను చేర్చనున్నారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటికి తుది జాబితాలో ఉన్న కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలను ఆర్థికం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం మార్గదర్శకులను త్వరగా గుర్తించి, వారి పరిధిలోని బంగారు కుటుంబాలకు దత్తత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. "రూట్స్" యాప్ ద్వారా ప్రజల నుండి వివరాలను సేకరించాలని సూచించారు. పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ప్రణాళిక విభాగం అధికారులు, నియోజకవర్గ విజనరీ ప్లాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఆగస్టు 15 శాపంగా మారునా...

- ఉచిత బస్సుతో రోడ్డున పడనున్న ఆటో కుటుంబాలు
- కూటమి ప్రభుత్వంపై మండిపడుతున్న ఆటో డ్రైవర్లు
- గత ప్రభుత్వం లాగా.... కూటమి ప్రభుత్వం కూడా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర - టెక్కలి : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళలు ఎప్పుడెప్పుడా అని సంబర పడుతున్న ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణానికి ఆగస్టు 15న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముహూర్తం ఖరారు చేసి ప్రకటించారు. అయితే ఈ పథకం మహిళలకు మేలు చేస్తున్న... ఆటోల పై ఆధారపడి ఉన్న డ్రైవర్లకు, కుటుంబాలకు మాత్రం నిరాశే మిగిలేస్తోందంట.

ఆటో డ్రైవర్లు ఆవేదన... ఆగస్టు 15 అంటే ఎంతో గర్వంగా చెప్పుకునే రోజు.. కానీ రాబోతున్న ఆగస్టు 15 ఆటో డ్రైవర్లకు, కుటుంబాలకు శాపంగా మారనున్నదని పాసిపోలమ్మ తల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు రోణి0కి. శ్రీనివాసరావు, యూనియన్ సభ్యులు అంటున్నారు. కూటమి ప్రభుత్వం మహిళలు కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఆటో డ్రైవర్ల కు సమస్యలు తెచ్చిపెట్టిందని అంటున్నారు. టెక్కలి నుండి తెంబూరు వరకు సుమారు 70 మంది ఆటో డ్రైవర్లు అరకొర సంపాదనతో బ్రతుకు జెండా లాగుతున్న తమ జీవితాలలో ఇది చీకట్లు నింపిందని పలువురు ఆటో డ్రైవర్లు దిగులు చెందుతున్నారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకం.... మరొకరికి నష్టం చేకూరుస్తుందనే విషయాన్ని గుర్తించకుండానే అమలు చేయడం సరికాదని మండిపడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు చేయూతనిస్తూ ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి వాహన మిత్ర రూపంలో కొంత సొమ్ము అందజేసి ఆటో డ్రైవర్లను, కుటుంబాలను ఆదుకుందని, కానీ నేడు కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను రోడ్డున పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుటుంబాలను పోషించేది ఎలా...? కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత హామీతో ఆటో డ్రైవర్లు ఉపాధి మీద గట్టి దెబ్బ కొట్టబోతుంది. ఇలాంటి సమయాలలో ఆటో డ్రైవర్ల కుటుంబాలను పోషించేది ఎలా అనే ఆలోచనలతో ఆటో డ్రైవర్లు తలకిందులవుతున్నారు. ప్రతినెల కట్టవలసిన ఆటో ఈఎంఐ లు, పిల్లలు ఫీజులు, ఇల్లు రెంట్లు, కుటుంబ సభ్యులు ఆరోగ్యాలు, మందులు, కరెంట్ బిల్లు, టీవీ బిల్లు, ఫోన్ బిల్లు, డ్రోక్రా, గ్యాస్, నిత్యవసర సరుకులు ఇలా నెలకు అయ్యే ఖర్చు ఎలా వస్తుందని, ఉచిత బస్సులు వస్తే తమ గిరాకీ తగ్గిపోతుందని,తమ కుటుంబాలను ఎలా పోషించేదో.. అని దిగులు చెందుతున్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి... మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తే ఆటో డ్రైవర్లకు గిరాకీ ఉండదని, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడవలసిన పరిస్థితి వస్తుందని, దీనిని కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆటో కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఆటో డ్రైవర్లు జీవనం కోసం నెలకు రూ.15,000 నుండి 20,000 రూపాయలు చెల్లించి ఆటో డ్రైవర్లు కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి కోరుతున్నారు.